క్లుప్తంగా

కేజీబీవీకి కంప్యూటర్ల వితరణ



బాల్కొండ: బాల్కొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి మండలంలోని చిట్టాపూర్‌కు చెందిన వ్యాపారవేత్త ఏనుగు దయానంద్ రెడ్డి మూడు కంప్యూటర్లను, ఒక ప్రింటర్‌ను సోమవారం వితరణ చేశారు. ఈసందర్భంగా పాఠశాల ఎస్‌వో భవాని మాట్లాడుతూ.. రూ. లక్ష యాభై వేల విలువ చేసే సామగ్రిని అందించారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద సోమవారం అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గద్దరన్న యాదిలో ద్వితీయ వర్ధంతికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇత్వార్‌పేట్ లింగన్న మాట్లాడుతూ ఈనెల 6న హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రభుత్వం, గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్ధంతి సభకు నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యక్షుడు సొడ జయరాజు, ఆర్మూర్ మండల అధ్యక్షుడు పింజ సుదర్శన్ గోలి నరేష్, సింధూకర్ చరణ్ కుమార్, బడా భీంగల్ భూమన్న, అంగుళీమాల, పింజ భూమేష్, బీసీ నాయకుడు భోజన్న, గణేష్ పాల్గొన్నారు.

చిన్నారులకు అన్న ప్రాసన



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవిందపేట్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నళిని మాట్లాడుతూ చిన్నారులకు ఆరు నెలల వరకు తల్లి పాలలను పట్టాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్న ప్రాసన చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి



మాక్లూర్: ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలని స్టేట్ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెబిన్ హుందాన్ అధికారులను కోరారు. సోమవారం మండల కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అధికారులతో మాట్లాడారు. తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో బ్రహ్మానందంలతో ఆయన చర్చించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా... లేదా అని ఆరా తీశారు. ఈకార్యక్రజుమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు జాఫర్, ఎస్‌కే అరీఫ్ పాల్గొన్నారు.

బీసీ గర్జనకు తరలిన నాయకులు



బాల్కొండ: డిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీల రిజర్వేషన్ 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో 5, 6 మరియు 7 తేదీల్లో చేపట్టిన బీసీ గర్జనకు ఉమ్మడి బాల్కొండ మండలం నుంచి కాంగ్రెస్‌పార్టీ బీసీ నాయకులు సోమవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బాల్కొండ, ముప్కాల్ మండలాల అధ్యక్షులు వెంకటేశ్‌గౌడ్, ముత్యంరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత దీక్షకు మద్దతుగా ..

బోధన్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షకు మద్దతుగా ఎడపల్లి మండల బీఆర్‌ఎస్ నాయకులు తరలివెళ్లారు. దీక్ష శిబిరంలో వారు కూర్చున్నారు. మాజీ ఎంపీపీ కొండెగల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్, నాయకులు ఉన్నారు.

తప్పని నిరీక్షణ

- కొత్త మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు కరువు
- ఏళ్ల తరబడి అద్దె ఇళ్లలోనే..



వినియోగంలో లేని పాఠశాల భవనంలో కొనసాగుతున్న ఏర్గట్ల ఎంపీపీ కార్యాలయం

మోర్తాడ్: పరిపాలన సౌలభ్యం కోసం కొత్త మండలాలు ఏర్పాటు చేసినా మౌలిక వసతుల కల్పనను మాత్రం మరిచారు. నూతనంగా ఏర్పడిన మండలాల్లో అరకొర వసతుల మధ్యే ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. ఏళ్ల తరబడి అద్దె ఇళ్లు, వినియోగంలో లేని కమ్యూనిటీ, ఇతర ప్రభుత్వ భవనాల్లో కార్యాలయాలను కొనసాగిస్తున్నారు. ఏర్గట్ల, మెండోరా, ముప్కాల్, రుద్రూర్, మోస్రా, చందూర్, మోపాల్, ఇందల్వాయి మండలాలు ఏర్పడి ఏడేళ్లవుతోంది. అలాగే రెండేళ్ల క్రితం అలూర్, సాలూర మండలాలను ఏర్పాటు చేశారు. అయితే ఏ ఒక్క మండలంలోనూ ప్రభుత్వ కార్యాలయాల కోసం భవనాలను నిర్మించలేదు. మండలాలు ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు భవనాల నిర్మాణ అంశం ప్రస్తావనకు రాకపోవడంతో నిధులు ఎప్పుడు మంజూరవుతాయా అనే నిరీక్షణ తప్పడం లేదు. తహసీల్, ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్, వ్యవసాయ శాఖ, ఐకేపీ, ఉపాధిహామీ, మండల విద్యావనరుల కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాల్సి ఉంది. ఆయా మండల కేంద్రాల గ్రామాభివృద్ధి కమిటీలు స్థల సేకరణ చేసి ప్రభుత్వానికి అప్పగించే అవకాశం ఉన్నా ప్రభుత్వం నుంచి నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వమైనా స్పందించి కొత్త భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.



అద్దె భవనంలో కొనసాగుతున్న ఏర్గట్ల తహసీల్ కార్యాలయం

ప్రభుత్వం స్పందించాలి



కొత్త మండలాల్లో కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం స్పందించాలి. కార్యాలయాలకు ఒక్కచోటనే భవనాల నిర్మాణం చేపడితే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయి. నిధులు కేటాయించి సొంత భవనాల నిర్మాణ పనులు ప్రారంభించాలి.
– కొలిప్యాక ఉపేంద్ర, మాజీ ఎంపీపీ, ఏర్గట్ల

నిరుపయోగంగా పశువైద్యశాల



గేటు, దర్వాజాలు లేని పశువైద్యశాల



పశు వైద్యశాలలో ఉంచిన ఫ్రీజర్లు

- బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో వైద్యశాల దర్వాజాలు, గేట్లు ఎత్తుకెళ్లిన దుండగులు
- అధికారులు స్పందించాలని గ్రామస్తుల వినతి

బాల్కొండ: బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో ప్రాథమిక పశువైద్యశాలలో వైద్యుడి పోస్టు కొన్నేళ్లుగా ఖాళీగా ఉంది. దీంతో భవనం నిరుపయోగం మారింది. ఇదే అదునుగా భావించిన దుండగులు తలుపులు, కిటికీలు, గేటును ఎత్తుకెళ్లారు. దీంతో వైద్యశాలలో కుక్కలు, పందులు సంచరిస్తున్నాయి. 317 జీవో ప్రకారం పశు వైద్యురాలు మెదక్ నుంచి ఇక్కడికి వచ్చారు. తరువాత మళ్లీ డిప్యూటేషన్ పై అదే ప్రాంతానికి వెళ్లారు. అప్పటి నుంచి పోస్టు ఖాళీగానే ఉంది. బాల్కొండ మండల కేంద్రంలోని ప్రధాన పశువైద్యశాలలో కూడా వైద్యాధికారి పోస్టు ఖాళీగానే ఉంది. ఉమ్మడి బాల్కొండ(బాల్కొండ, ముప్కాల్, మెండోరా) మండలంలో ఇన్‌చార్జి పశు వైద్యాధికారితో కాలం వెళ్లదీస్తున్నారు. కిసాన్‌నగర్ గ్రామానికి చెందిన పశువుల పెంపకందారుల జీవాలకు రోగాలు వస్తే బాల్కొండ పశువైద్యశాలకు వెళ్లాల్సి వస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

గదుల్లో ఫ్రీజర్లు భద్ర పరిచారు..

పశువైద్యశాలలోని గదులను మృతదేహాలను భద్ర పరిచే ఫ్రీజర్ల కోసం వినియోగిస్తున్నారు. అక్కడి నుంచే ఎవరైనా ఉచితంగా తీసుకెళ్లే విధంగా ఓ క్లబ్ వారు వీటిని ఏర్పాటు చేశారు. వైద్యశాలలో ఫ్రీజర్లను భద్రపర్చడం ఇబ్బందిగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

కిసాన్‌నగర్‌లో ఆస్పత్రి భవన పరిస్థితిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కనీసం గేటు ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించాం. మరోసారి ప్రతిపాదనలు పంపుతాం. – డాక్టర్ గౌతంరాజు,
ఇన్‌చార్జి పశువైద్యాధికారి, బాల్కొండ

విద్యుత్ సమస్య లేకుండా చూడండి



ఫోన్‌లో మాట్లాడుతున్న వేముల

వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామంలో సాగు కు నెలకొన్న విద్యుత్ సమస్య తీర్చాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈ రవీందర్‌తో సోమ వారం ఫోన్‌లో కోరారు. పడగల్‌లో వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సక్రమంగా జరగడం లేదని, దాంతో మొక్కజొన్న పంట ఎండిపోయే పరిస్థితి నెలకొందని స్థానిక రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గత కొద్ది రోజులుగా ఒకవైపు ఆరుగంటలు, మరోవైపు ఆరుగంటలు కరెంటు సరఫరా ఇస్తున్నారని దీంతో పంటలకు నీరు సరిగ్గా అందక ఎండిపోయే ప్రమాదముందని ఎమ్మెల్యే వేముల ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. రైతులు సబ్‌స్టేషన్‌కు వెళ్లి అడిగితే లో వోల్టేజీ సమస్య ఉందని, 3 కెపాసిటర్ సెల్స్, 4 బ్యాటరీలు ఉంటే సమస్య పరిష్కారం అవుతుందని చెబుతున్నారన్నారు. మెటీరియల్ అందజేసి రైతులకు విద్యుత్ సమస్య లేకుండా చూడాలని ఎస్.ఈ.కి ఎమ్మెల్యే సూచించారు.

క్రీడా పోటీలకు సంసిద్ధం చేయాలి



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలంలో త్వరలో నిర్వహించబోయే అంతర పాఠశాలల మండల క్రీడా పోటీలకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను సంసిద్ధం చేయాలని ఎంఈవో రాజ గంగారం సూచించారు. ఆర్మూర్ ఎమ్మార్సీ కార్యాలయంలో సోమవారం పీడీ, పీఈటీలతో నిర్వహించిన సమావేశంలో ఎంఈవో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల వారు గ్రామస్తులతో, పుర ప్రముఖులతో చర్చించుకుని ముందుకు వస్తే తేదీలను నిర్ణయించుకుని క్రీడలు నిర్వహించుకుందామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ పీడీలు గోపి రెడ్డి, మల్లేష్ గౌడ్, గంగాధర్, మధు, గంగా రెడ్డి, నిఖిత, రాజేశ్వర్, జ్ఞానేశ్వర్, బ్రిజేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం



వర్నిలో రోడ్డుకు ఆనుకొని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

వర్ని: మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన భూమికి సమాంతరంగా ఉండి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ఐదేళ్ల క్రితం వర్ని మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. దీంతో రోడ్డు పక్కనే ఉన్న 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ రోడ్డుకు సమాంతరంగా అయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ ఫార్మర్‌ను మరోచోటికి తరలించలేదు. ట్రాన్స్ ఫార్మర్ ఎత్తును పెంచలేదు. రోడ్డు పక్కన దుకాణ సముదాయులున్నాయి. ప్రమాదం పొంచి ఉన్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ట్రాన్స్ ఫార్మర్‌ను మరోచోటికి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

'ప్రజలే తగిన బుద్ధి చెబుతారు'



మాట్లాడుతున్న మార చంద్రమోహన్

ఆర్మూర్‌టౌన్: జనహిత పాదయాత్రకు లభించిన విశేష జనదారణను జీర్ణించుకోలేని మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నడని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మారచంద్రమోహన్, ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్ ఎద్దేవా చేశారు. పాదయాత్ర విజయంతం కావడాన్ని పుర్కరించుకొని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించడానికి కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర చేపట్టారన్నారు. కాంగ్రెస్ అగ్రనాయకులపై మరోసారి నోరు జారితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ విట్టం జీవన్, కాంగ్రెస్ నాయకులు చిన్నా రెడ్డి, పండిత్ పవన్, ఫయాజ్, మాజిద్, రేగుల సత్యనారాయణ, భూపేందర్ తదితరులున్నారు.

శివాలయంలో భక్తుల పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో శ్రావణ సోమవారం రెండో రోజు కావడంతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులు రామాలయం, అయ్యప్ప ఆలయం, దుర్గామాత, హనుమాన్ ఆలయను సందర్శించి పూజలు చేశారు. అనంతరం నందీశ్వర మహరాజ్ సమక్షంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీ సేవ నిర్వహించారు. భక్తులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేశారు. సుమన్, పీసీ గంగారెడ్డి, మల్లయ్య, కొంత మంజుల, చరణ్‌రెడ్డి, జిమ్మిరవి, సిద్దుల గుట్ట సేవ సమితి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్

ఆర్మూర్‌టౌన్: ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కమ్యూనిటీ హెల్త్ అధికారి ప్రదీప్ కుమార్ అన్నారు. పట్టణంలోని బాలుర జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు అర్బన్‌హెల్త్‌సెంటర్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సీజనల్ వ్యాధులపై తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీబ్ యూనిట్ అధికారి సాయి, హెల్త్ అసిసిస్టెంట్ ఆనంద్, సౌందర్య, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తడిపొడి చెత్తపై...

పట్టణంలోని 4వ, 7వ వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సోమవారం మున్సిపల్ పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి కాలనీవాసులకు తడిపొడి చెత్తపై అవగాహన కల్పించారు. తడిపొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరి ఎస్సై సురేష్, వార్డ్ అధికారులు, మెప్మా ఆర్పీలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాల్లో డీజేలు వాడొద్దు



మాట్లాడుతున్న నందిపేట ఎస్సై గణేశ్



మాట్లాడుతున్న మాక్లూర్ ఎస్సై రాజశేఖర్

రుద్రూర్/మాక్లూర్/నందిపేట: గణేశ్ మండపాల వద్ద, నిమజ్జన శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదని పోలీసులు పేర్కొన్నారు. ఈవిషయమై సోమవారం కోటగిరి, మాక్లూర్, నందిపేట పోలీస్‌స్టేషన్ల ఆవరణలో డీజే నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఎస్సైలు సునీల్, రాజశేఖర్, గణేశ్ అవగాహన కల్పించారు. ఎక్కవ శబ్దంతో డీజేలు ఏర్పాటు చేయడంతో దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున డీజేలకు అనుమతి ఇవ్వడం లేదని ఎస్సైలు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డీజేల నిర్వహకులు పాల్గొన్నారు.

ఎస్సైపై చర్యలు తీసుకోవాలి



బోధన్ ఏసీపీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందిస్తున్న బాధితుడు హరికృష్ణ

బోధన్‌టౌన్/రుద్రూర్: కోటగిరి ఎస్సై సునీల్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బాధితుడు రుద్రూర్ మండల బీజేపీ అధ్యక్షులు ఆకపాటి హరికృష్ణ, బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బోధన్ ఏసీపీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడారు. కోటగిరి మండల కేంద్రంలోని ఓ హెర్ కటింగ్ షాపులో ఆదివారం కోటగిరి ఎస్సై సునీల్ తనతో వాగ్వివాదానికి దిగి బెదిరించడంతోపాటు దురుసుగా వ్యవహారించాడని హరికృష్ణ ఆవేదన వ్యక్తం చేశాడు. అలాగే రుద్రూర్ సీఐ కార్యాలయంలో సీఐ కృష్ణకు బాధితుడు హరికృష్ణ ఫిర్యాదు చేశారు. ఈవిషయమై విచారణ జరిపి ఎస్సైపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మండల బీజేపీ నాయకులు గజేందర్, రామరాజు, ప్రశాంత్ గౌడ్ తదితరులున్నారు.

ఏపీఎం సేవలు అభినందనీయం

రుద్రూర్: రుద్రూర్ ఐకేపీ ఏపీఎంగా భాస్కర్ సేవలు అభినందనీయమని మహిళ సమాఖ్య మండల అధ్యక్ష, ఉపాధ్యాక్షులు దృపతి, పావని కొనియాడారు. తొమ్మిదేళ్ల ఏపీఎంగా విధులు నిర్వర్తించి కోటగిరికి బదిలిపై వెళ్తున్న భాస్కర్‌ను సోమవారం మండల కేంద్రంలో మహిళ సమాఖ్య, ఐకేపీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సంపత్ కుమార్, కెనరా బ్యాంక్ మేనేజర్ దారవత్ ఈరు, రుద్రూర్ మండల ఐకేపీ ఏపీఎం బస్వంత్ రావు, సీసీలు నాగరాజు, పద్మ, ఐకేపీ సిబ్బంది, వివిధ గ్రామాల మహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో ఔషధ మొక్కల దినోత్సవం



మొక్కలు నాటుతున్న యోగా సాధకులు

రుద్రూర్: రుద్రూర్ యోగా, ధ్యాన కేంద్రం ఆవరణలో సోమవారం యోగాసాధకులు ఔషధ మొక్కల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా 54 ఔషధ మొక్కలను నాటారు. అంతకు ముందు యోగా భవనంలో యజ్ఞం, యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పతంజలి యోగా సమితి రాష్ట్ర మీడియా విభాగం ఇన్‌చార్జి విశ్వనాథ్ మహాజన్ మాట్లాడారు. పతంజలి యోగా సమితి అధ్యక్షుడు ఎన్. బాల్‌రాజ్, సాయిలు, యువ భారత్ అధ్యక్షుడు పురుషోత్తం, గౌరవ అధ్యక్షుడు బెజగం వెంకటేష్, పద్మ ప్రదీప్, వాంకరే రామరాజు, బి. శివప్రసాద్, ఎన్. బాలరాజ్, వీరపురం సాయిలు, బి.శ్రీనివాస్, డి సతీష్ , జగన్ గౌడ్, పోశెట్టి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు ప్రారంభం



బాల్కొండ : ముప్కాల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం 2025 సంవత్సరానికి సంబంధించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నవీన్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం కృషితోనే ప్రస్తుతం పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నాయన్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే పెన్షన్ విద్రోహ దినం ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో జక్కుల రవికుమార్, పీఆర్టీయూ నాయకులు గంగారాం, లక్ష్మణ్, నరేందర్, రామకృష్ణ, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

బోధన్: వర్షాకాలం సీజన్ వ్యాధుల ప్రభావం నేపథ్యంలో గర్భిణులు ఆరోగ్య రక్షణపై జాగ్రత్తలు తీసుకోవాలని సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రాజ్‌కుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ల్యాబ్ టెక్నిషియన్ శ్రీనివాస్ గర్భిణీలకు రక్త పరీక్షలు చేశారు.

ఘనంగా పాప నాగమ్మకు బోనాలు

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రావణ మాసం సందర్బంగా పాపనాగమ్మకు బోనాలు తీశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి తెప్పోత్సవం చేశారు. అనంతరం గంగపుత్ర సంఘం ప్రతినిధులు మాట్లాడారు. వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరారు. మత్స్య పారిశ్రామిక సంఘం , గంగపుత్ర సంఘం ప్రతినిధులు కోట అబ్బయ్య, గంగాధర్, పోషెట్టి, సాయిలు, లక్ష్మణ్ తదితరులున్నారు.



సంక్షిప్తం

నేటి ఉపాధ్యాయుల ధర్నా విజయవంతం చేయండి

వేల్పూర్/ఆర్మూర్‌టౌన్ : విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు విజయ్ కుమార్, ఏక్‌నాథ్, వాజిద్ అహ్మద్ దేవానందం, గంగాధర్, దాసు లు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలన్నారు. ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీరువా వితరణ

బోధన్‌టౌన్(బోధన్): లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని లీగల్ అడ్వైజర్ సెంటర్‌కు రూ. 10 వేల విలువ గల బీరువాను పంపిణీ చేశారు. దాతగా కంది శ్రీనివాస్ రావు అందించారని లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని అధ్యక్షులు అశోక్ తెలిపారు.లయన్ పావులూరి వెంకటేశ్వర్‌రావ్, సాయిబాబ, లీగల్ అడ్వైస్ సెంటర్ కో- ఆర్డినేటర్ పద్మాసింగ్, పావులూరి సుజాత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

రెంజల్(బోధన్): రెంజల్ మండలంలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సోమవారం పర్యటించారు. ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశమైన కలెక్టర్ మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. టెండర్ల ప్రక్రియను పూర్తిచేసి అన్ని పనులు గ్రౌండింగ్ అయ్యేలా చొరవ చూపాలని సూచించారు. అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం చేయొద్దన్నారు. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీవోను ఆదేశించారు. గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా కార్యదర్శులకు ఆదేశాలివ్వాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కలిసి తహసీల్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులు, పరిష్కారమైన వివరాలను తెలుసుకున్నారు. ఎంఈవో ఆంజనేయులు, ఇన్‌చార్జి తహసీల్దార్ ఆసియా ఫాతిమా తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవీపేట : మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ సోమవారం తెలిపారు. సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లొమాల్లో సీట్లు మిగిలాయని, ఈనెల 11 లోపు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



మాక్లూర్: మండలంలోని రాంచంద్రాపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో గంగాధర్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు నిర్మాణం పనుల ఫొటోలను ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు. ఏఈలు లబ్ధిదారులకు తగు సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు అందించాలన్నారు. కాంగ్రెస్ నాయకుడు సక్కి ప్రభాకర్, జీపీ కార్యదర్శి నాగేంద్ర, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉన్నారు.